జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 20 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 3



# ఎస్ఎస్సి , ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** నేటి నుండి 27 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఎస్ఎస్సి ,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు,ర్యాలీలకు,మైకులుడిజేలతో

మిగతా 2 లో...



- డిటిసిపి ఊసే లేదు .?
- అధికారుల జాడే లేదు.?
- మర్మమేమిటో జర చెప్పండి సార్
- మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి లో అనుమతి లేని అక్రమ వెంచర్ పరిస్థితి

# అనుమతులు శూన్యం...
## బిందాస్ గా ప్లాట్ల అమ్మకాలు.?

**బోనకల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన అక్రమంగా వెలిసిన వెంచర్ కి అనుమతులు శూన్యం.? ఆ వెంచర్ యజమాని మాత్రం వెంచర్ లో ప్లాట్ల అమ్మకాలు బిందాస్ గా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.? అసలు విషయం ఏమిటంటే ఈ వెంచర్లో ప్లాట్ల అమ్మకాలు కూడా పూర్తిగా అయిపోయినట్లు కూడా తెలుస్తుంది.? ఇదంతా ఎలా జరుగుతుంది.? అనుమతి లేని ఈ వెంచర్ పై పత్రికల్లో వార్తలు వచ్చిన అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు కూడా వస్తున్నాయి.? ఈ వెంచర్ పై చర్యలు తీసుకోవడంలో అధికారులు కూడా విఫలమైనట్లు తెలుస్తుంది.? ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుందని తెలిసి కూడా అధికారులు మౌనానికి గల కారణాలేంటో తెలియాల్సి ఉంది.? ఈ వెంచర్ కు నాలా కన్వర్షన్ ఒకటే ఉన్నట్లు తెలుస్తుంది.? మరి డిటిసిపి, స్థానిక గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు, ప్లాట్ల అమ్మకాలు ఎలా కొనసాగిస్తారు.? డిటిసిపి అనుమతి లేకుండా అనధికారికంగా ఈ వెంచర్ లో ప్లాట్లను అమ్ముతున్నట్లు బహిరంగంగానే

మిగతా 2 లో...

# పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్



2 లో...



- డ్రైవర్లు దందా కు రైతుల ఇబ్బందులు
- లేకుంటే ఐదు రోజులైనా బస్తాలు వెళ్లేది లేదు.
- రైతులు నిరాకరించటంతో నిలిచిన ఎగుమతులు.
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

3 లో...

## బస్తాకు రూ.4 లేదా రూ.5 ఇస్తేనే
# ఎగుమతులు...!

## పలు అభివృద్ధి కార్యక్రమాలు,ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థలను ప్రారంభించారు.మొదటగా 45వ డివిజన్‌లోని మయూరి సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం 18వ డివిజన్‌లో ప్రారంభించిన మణికంఠ టూర్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. తరువాత 20వ డివిజన్ మమత రోడ్డులో నిర్మించిన ఆహార వీధి రెస్టారెంట్‌ను ప్రారంభించారు.25వ డివిజన్‌లోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఆయన,బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన జే కే యం సోలార్ పవర్ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు.తదనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలుసుకుని సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 47వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు నాళం సతీష్ఆధ్వర్యంలో కేబుల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన దుకాణాల చిరు వ్యాపారులకు అధికారిక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ,మార్కెట్ చైర్మన్ యారగర్ల హనుమంతరావు,ఖమ్మం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మహమ్మద్ ఆశ్రిఫ్, రాపర్తి శరత్, తుపాకుల ఏడుకొండలు,మండడపు మనోహరరావు,తుపాకుల శ్రీను,దానాల రమణ, పత్తికొండ శ్రీనివాసులు, ఎల్నాటి కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి , ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి... )

ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు.పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అనుమతులు శూన్యం ...

(మొదటి పేజీ తరువాయి... )

అమ్ముకుంటున్నట్లు తెలుస్తుంది.? అంటే అభివృద్ధి వేగం అక్రమాలు అనంతం అన్నట్లుగా ఈ వెంచర్లో కనిపిస్తుంది.? అది కూడా ఎక్కడో అనుకుంటే పొరపాటే. స్వయానా బోనకల్ మండల కేంద్రంలోనే ... అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలకు అడ్డాగా ఉన్న బోనకల్ మండల కేంద్రం లోనే ఈ పరిస్థితి. మండల కేంద్రం అయి ఉండి కూడా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పంచాయతీకి 10% ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా ఈ వెంచర్లో హద్దురాళ్ళను బాతి ప్లాట్ల అమ్మకాలు ఎలా కొనసాగిస్తున్నారు అంటూ స్థానికులు అంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

### అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏమిటి.?

అనుమతులు లేని ఈ అక్రమ వెంచర్లో ప్లాట్ల అమ్మకాలు జరుగుతుంటే అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించే అంశంగా మారింది. అధికారుల మౌనానికి అంతర్యం ఏమిటో తెలియాల్సి ఉంది.? ఈ అక్రమ వెంచర్ అధికారుల కంతన పడలేదా.? లేక అధికారులకు అధికార పార్టీ ఒత్తిడీలు ఎక్కువగా ఉన్నాయా తెలియాలి.? ఎందుకు అధికారులు వెంచర్ పై మౌనం పాటిస్తున్నారు.? అనధికారికంగా వేసిన ఈ వెంచర్ పై చర్యలు తీసుకోకపోగా అధికారుల మౌనానికి గల కారణాలు ఏమిటో తెలియాలి అని అంటున్నారు స్థానికులు.? అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటుచేసిన రియల్టర్ లను కాపాడుతున్నది ఎవరు.? యదేచ్చగా వెలిసిన ఈ వెంచర్ పై చర్యలు తీసుకోకపోవడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని తెలిసి కూడా అధికారుల మౌనానికి అర్థం కాని పరిస్థితి నెలకొంది.? ఇది ఇలా ఉండగా మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో అనధికారికంగా వెంచర్లు వేసిన వారిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందని మండల వ్యాప్తంగా జోరుగా చర్చ సాగుతుంది. ఇకనైనా దీనిపై అధికారులు స్పందిస్తారా లేదా చూడాలి.?



- డ్రైవర్లు దందా కు రైతుల ఇబ్బందులు
- లేకుంటే ఐదు రోజులైనా బస్తాలు వెళ్లేది లేదు.
- రైతులు నిరాకరిం చటంతో నిలిచిన ఎగుమతులు.
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

## బస్తాకు రూ.4 లేదా రూ.5 ఇస్తేనే

# ఎగుమతులు...!

**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:** రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులను లారీ డ్రైవర్లు ఇబ్బందులు పెడుతున్నారు. అడిగినంత ఇవ్వకుంటే లారీల ఎగుమతులు చేయటం లేదని రైతులు వాపోతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని మోటాపురం లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లో రైతుల గోడు ను పట్టించుకునే వారే కరువయ్యారు. కాంటా వేసిన బస్తాలను ఎగుమతి చేసేందుకు లారీ డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అవసరం ను బట్టి రూ.4 నుంచి రూ.5 వరకు ఇస్తేనే ఎగుమతులు చేస్తామని డిమాండ్ చేస్తున్నారు. దీంతో రైతులు వేలాది రూపాయాలు నష్టపోతున్నారు. ఇబ్బందులు పడలేక కొంత మంది రైతులు రూ.2 లను ఇచ్చి ఎగుమతులు చేయించుకుంటున్నారని పలువురు రైతులు పేర్కొంటున్నారు. మిల్లుల వద్ద లారీ దిగుమతుల కోసం రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నామని...ఆ నష్టం ను రైతులే డబ్బులు ఇవ్వాల్సిందేనని రైతుల వద్ద నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి లారీలు రాకపోవటంతో ఎక్కడిబస్తాలు అక్కడే మూలుగుతున్నాయి కేంద్రం పై పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. రైతులు డబ్బులు ఇవ్వటం లేదు కాబట్టే రావటం లేదని రైతులు ఆరోపిస్తుండుగా.... మిల్లుల వద్ద దిగుమతులు ఆలస్యం అవుతుందని అందుకే రావటం లేదని నిర్వహాకులు తెలుపుతున్నారు. ఆరుగాలం పండించిన పంట విక్రయం కు వచ్చే సరికి అమ్ముకున్న మొక్కజొన్న ను ఎగుమతులు చేసుకోలేకపోతున్నామని రైతులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల ఇబ్బందులను పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పై సోసైటీ కార్యదర్శి రంగారావు ను వివరణ కోరగా...డ్రైవర్లు బలవంతం చేయటం లేదని... ఇష్టమైన వారు ఇస్తే మాకు సంబంధం లేదన్నారు. డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తే సహించమని పేర్కొన్నారు. లారీలు రానీ మాట వాస్తవం అన్నారు.

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- అట్టహాసంగా దారేడు, పడమటి తండా, కామంచికల్ శాఖ మహాసభలు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీయేనని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కామాంచికల్, దారెడు, పడమటి తండా గ్రామాల్లో జరిగిన సీపీఐ శాఖ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ఇతర రాజకీయ పార్టీలకు ప్రజా సమస్యలపై పోరాడే తత్వం లేదని విమర్శించారు. పేదల కష్టాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం గళమెత్తే ఏకైక శక్తి ఎర్రజెండానేనని స్పష్టం చేశారు.ప్రజల హక్కుల సాధన, సంక్షేమం కోసం సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆయా శాఖల నూతన కమిటీలను అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కామంచికల్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ పాషా, సహాయ కార్యదర్శిగా వెంకటకృష్ణ, పడమటి తండా సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా శంకర్, సహాయ కార్యదర్శి గారి నరేష్ , దారేడు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా మీరా , సహాయ కార్యదర్శిగా సుమన్ ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, అజ్మీరా రామ్మూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రమేష్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్,, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా షైన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథులుగా రావినూతల సర్పంచ్ భూక్య భద్రునాయక్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు, వేషధారణ
- షైన్ స్కూల్ పిల్లల భవిష్యత్తు కోసం బాటలు వేస్తుంది
- కరస్పాండెంట్ ఆన్సర్ పాషా
- రావినూతల సర్పంచ్, బోనకల్ ఉపసర్పంచ్ ను సన్మానించిన షైన్ స్కూల్ సిబ్బంది






**బోనకల్, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావినూతల సర్పంచ్ భూక్య భద్రునాయక్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దమొత్తం లో హాజరయ్యారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, వేశాధారణలు అందరిని ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండా మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు షైన్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో కూడా మంచి ఫలితాలు సాధించినందుకు యజమాన్యానికి ఉపాధ్యాయులకి అభినందనలు తెలిపారు. ఇంకా భవిషత్తు లో కూడా మంచి ఫలితాలు రావాలని, షైన్ హై స్కూల్ కి ఎప్పుడు తన సపోర్ట్ ఉంటుందని, ఏ సహాయం కావాలన్నా ముందు ఉంటానని హామీ ఇచ్చారు. కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ... మన షైన్ హై స్కూల్ ఎప్పుడు పిల్లల బంగారు భవిషత్తు కోసం బాటలు వేస్తుందని అన్నారు. విద్యార్థుల కి నాణ్యమైన విద్య అందించడమే వారి లక్ష్యం అన్నారు .. డైరెక్టర్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ... మన షైన్ హై స్కూల్ మీద తల్లిదండ్రులు ఎప్పుడు వారి ఆదర అభిమానాలు చూపించారని, వారి ఆదరణ, ఆశీస్సులు ఎప్పుడు ఇలాగే ఉండాలని అన్నారు. తల్లిదండ్రుల అండదండలు ఉంటే ఏదయినా సాధిస్తాం అన్నారు. అనంతరం రావినూతల సర్పంచ్ భూక్య భద్రు నాయక్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ లను షైన్ స్కూల్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మేయర్ నీరజ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరం పి జి కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిభీషన్ ను నగర మేయర్ పునుకొల్లు నీరజ, కాం గ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ ,తుంబురు దయాకర్ రెడ్డి ఆదివా రం రా త్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండు వేసవిలో సా యంత్రం వేళ అటవిడుపుగా అన్ని వయస్సుల వారిని ఈ ఎగ్జిభీషన్ ఆకట్టు కుం టుదని చెప్పారు. ఈ సారి జలపాతం ఎగ్జిభీషన్ ప్రత్యేక ఆకర్షణ గా పురజనుల ఆదరణ అందరి అభిమానం, నమ్మకాన్ని వ్యక్తం చేసారు. వీటితో పాటు ఎన్నో ప్రత్యేక ఆకరక్షణ లు ఉన్నాయన్నారు. అనంతరం నిర్వాహకులు అమర్ల పూడి బాల శౌరి,తుమ్మా అప్పి రెడ్డి,ఉమా మహేశ్వర్ రాజు,గడ్డం అచ్చయ్య, వా సు, మాట్లాడుతూ ఈ ఎగ్జిభీషన్ దాదాపు 60రోజులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ పట్టణ అ ధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,కార్పొరేటర్ రావూరి సైదా బాబు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారాలకు నూతనంగా రెండు కోట్లు తో నిర్మించిన 66 నూతన షాప్స్ పత్రాలు అందజేత



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో 46,47 లో డివిజన్లకు సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ ని కోల్పోయిన చిరు వ్యాపారులకు నూతనంగా రెండు కోట్లతో నిర్మించిన 66 నూతన షాప్స్ కు సంబందించిన పత్రాలను ఆదివారం క్యాంపు కార్యాలయంలో వ్యాపారులకు డా.తుమ్మల యుగంధర్ ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా అందించడం జరిగింది,వ్యాపారం చేసుకుని రోజు జీవనం సాగించే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపారు,దీంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన మాట ప్రకారం అతి కొద్దికాలంలోనే చేసి చూపించారని చిరు వ్యాపారులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు,తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల సారధ్యంలో ఖమ్మం నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని,దానిలో భాగంగానే కేబుల్ బ్రిడ్జి నిర్మాణం,వరదలు నుండి ప్రజలను కాపాడం కోసం మున్నేరు రిటైలింగ్ వాల్ నిర్మాణం,ఖిల్లా రూప్ వే,ఖమ్మం నూతన వ్యవసాయ మార్కెట్ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఖమ్మం నగరాన్ని మొదటి స్థానంలో తీర్చిదిద్దుతున్నారని తెలిపారు,మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నేతృత్వంలో అన్ని విధాలుగా ఖమ్మం అభివృద్ధి చెందుతున్నది అభిప్రాయపడ్డారు,లబ్ధిదారులు మాట్లాడుతూ ఎంతో మంది మమల్ని భయ బ్రాంతులకు గురి చేసి,ఇది సాధ్యం కాదన్నారు,కానీ యుగంధర్ మా విషయంలో చాలా చొరవ తీసుకొని వేగంవంతం చేశారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంత రావు,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాళం సతీష్ , మహమ్మద్ అశ్రీఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులకు సన్మానం చేసిన మత్తి శ్రీనివాసరావు



**కల్లూరు ఏప్రిల్ 19: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సన్మాన కార్యక్రమం మతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, కార్యనిర్వాహక సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత, ప్రధాన కార్యదర్శి షేక్ .సిరాజుద్దీన్‌లను మత్తి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి సన్మానించారు. నాయకులు మాట్లా డుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలంతా ఐక్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ నాయకులను గు ర్తించి సన్మానించడం అభినందనీయమని హాజరైన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి కొండయ్య, యా ర్మల నర్సిరెడ్డి, సర్పంచ్ భూక్య రవీంద్రబాబు, యరకరెడ్డి బసివిరెడ్డి, వణుకూరి నర్సింహారెడ్డి, యలమరెడ్డి వెంకట రామిరెడ్డి, శీలం నారాయణరెడ్డి, బొడ్డు అప్పయ్య, షేక్.నబీ, వేముల కృష్ణ, షేక్ .జానీ, షేక్.భాజీ, అవులూరి శ్రీనివాసరెడ్డి, జక్కు కృష్ణయ్య, అంజమ్మ, శ్రీనుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతి

- ఇంటి పెద్ద కోల్పోవడంతో విషాదంలో కుటుంబ సభ్యులు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని చింతపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రా మానికి చెందిన ఎనిగళ్ల వీరభద్రం (48) గత కొన్నేళ్లుగా తాడిచెట్లు ఎక్కుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే ఆదివారం సా యంత్రం తాడిచెట్టు ఎక్కి కల్లు తీ స్తుండగా ఒక్కసారిగా మోకు జారి కిందపడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూడగాబలంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంటి పెద్దను కోల్పవడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, గౌడ సంఘ ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించినివాళులర్పించారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## ఉద్యోగాల భర్తీ చేపట్టాలి.. నిరుద్యోగ భృతిని చెల్లించాలి

- ఏఐవైఎఫ్ డిమాండ్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను వంచించడం మానుకోవాలని, ఎన్నికల ముందు ఇచ్చి న హామీల మేరకు తక్షణమే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణ య్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు... రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఆకాశమే హద్దుగా వాగ్దానాలు చేసి, గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలోనూ, ప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతిని అందించడంలోనూ పాలకులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హక్కుల సాధన కోసం నిరుద్యోగ యువత అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాలు ఇప్పటికైనా మొండి వైఖరి వీడాలని హితవు పలికారు. లేనిపక్షంలో యువతను సంఘటితం చేసి ఉధృత పోరాటాలతో ప్రభుత్వాల మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.